# నిర్మల్‌లో సెక్స్ రాకెట్

- ఇంద్రానగర్ కేంద్రంగా వ్యభిచారం
- పోలీసుల అదుపులో ఇద్దరు మహిళలు, విటుడు
- మద్యం బాటిళ్లు, సెల్ఫోన్లు, కండోమ్స్ స్వాధీనం
- వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ

**నిర్మల్, సెప్టెంబర్ 24**

నిర్మల్ జిల్లా కేంద్రంగా కొన్ని నెలలుగా కొనసాగుతున్న సెక్స్ రాకెట్‌ను పోలీస్ యంత్రాంగం ఛేదించింది. నిర్మల్ పట్టణంలో పెద్దలు నివాసముండే ఇంద్రానగర్ కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని గుట్టు చప్పుడు కాకుండా ఓ మహిళ వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తోంది.



### సోఫీనగర్ నుంచి ఇంద్రానగర్‌కు షిఫ్ట్

నిర్మల్ పట్టణ నడిబొడ్డున గల ఇంద్రానగర్ కేంద్రంగా సెక్స్ వ్యవహారం నడుపుతున్నారు. పెద్దలు నివాసముండే ప్రాంతం కావడం వల్ల ఎవరికీ అనుమానం రాకుండా ఉంటుందని ఈ కాలనీని ఎంపిక చేసుకుని వ్యభిచారం చేస్తున్నారు. శాంతినగర్ కాలనీకి చెందిన నఫీసా బేగం ఇంద్రానగర్‌లో వ్యభిచార గృహాన్ని నడిపిస్తోంది. గతంలో ఈమె సోఫీనగర్‌లో తన సొంత ఇంట్లో వ్యభిచార గృహాన్ని నడపడం వల్ల కాలనీవాసులు వ్యతిరేకించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడ తన వ్యవహారం నడవదని భావించిన నఫీసా బేగం తన వ్యాపారాన్ని ఇంద్రానగర్‌కు మార్చుకుంది.

### పక్కా సమాచారంతో దాడి

పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో వ్యభిచార గృహం నడుస్తుందన్న పక్క సమాచారంతో ఏఎస్పీ రాజేష్ మీనా, పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో రెక్కీ నిర్వహించి దాడి చేశారు.గత కొన్ని నెలలుగా నిర్మల్ పట్టణ పరిధిలోని ఇందిరా నగర్ ప్రాంతంలో ఒక ఇంటిని కేంద్రంగా చేసుకొని కొందరు మహిళలు కలిసి వ్యభిచార గృహాన్ని నడుపుతున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు పక్కా ప్రణాళికతో దాడి నిర్వహించారు.ఈ దాడిలో భాగంగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిని చుట్టుముట్టి, లోపలికి వెళ్లి తనికి చేయగా వ్యభిచార గృహాన్ని నడిపిస్తున్న మహిళలను, ఒక బాధితురాలిని,అలాగే ఒక విటుడిని అదుపులోకి తీసుకున్నారు.

### పేద మహిళలే లక్ష్యంగా

పేద మహిళలను లక్ష్యం చేసుకుని వ్యభిచార రొంపిలోకి దింపుతున్నారు. వారి ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకున్న నఫీసా బేగం వారిని చేరదీసి ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తోంది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మహిళలు వీరి ఉచ్చులో పడ్డట్లు తెలుస్తోంది. నిర్మల్ జిల్లాతోపాటు పక్కనే ఉన్న నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన విటులు వీరి వద్దకు వస్తున్నట్లు సమాచారం.

### మద్యం బాటిళ్లు, సెల్ ఫోన్లు స్వాధీనం

పట్టణంలోని ఇంద్రానగర్‌లో కొనసాగుతున్న వ్యభిచార గృహంపై పోలీసులు జరిపిన దాడిలో అనేక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. సెల్‌ఫోన్లు, మద్యం బాటిళ్లు, కండోమ్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రతినిత్యం మద్యం మత్తులో వీరి వ్యవహారం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.



### పోలీసులకు చిక్కిన మరింత సమాచారం

పట్టణంలోని ఇంద్రానగర్లో కొనసాగుతున్న వ్యభిచార గృహంలో పోలీసులు జరిపిన తనిఖీల్లో పోలీసుల చేతికి రహస్య సమాచారం చిక్కినట్లు తెలుస్తోంది. వ్యభిచార గృహ నిర్వాహకురాలి సెల్ ఫోన్‌తో పాటు మరో మహిళ, విటుని సెల్ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకురాలి సెల్‌ఫోన్ ఆధారంగా ఎవరెవరు ఈ వ్యభిచార గృహానికి వచ్చారు అనే సమాచారం పోలీసుల చేతికి చిక్కింది. దీని ఆధారంగా మరింత మందిని పోలీసులు అరెస్టు చేసే అవకాశముంది.

### చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే శిక్షలు తప్పవు: ఎస్పీ జానకి షర్మిల

ఎంతటి వారైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. శాంతినగర్ కాలనీకి చెందిన నఫీసా బేగం ఈజీ మనీకి అలవాటు పడ్డ మహిళలను చేరదీసి ఈ అక్రమ వ్యవహారాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. వీరి ఉచ్చులో అనేకమంది పేద మహిళలు పడ్డట్లు తమ వద్ద సమాచారం ఉందని వివరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవరు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల గౌరవం, రక్షణ, యువత భవిష్యత్తు పరిరక్షణ, సమాజ నైతిక విలువల పరిరక్షణ కోసం పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పి సూచించారు. ఈ సందర్భంగా వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసిన ఎస్పీ రాజేష్ మీన, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్‌లను ఎస్పీ అభినందించారు. విలేకరుల సమావేశంలో ఎస్సై, సీఆర్వో రవి నాయుడు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా అమ్మవారికి పూజలు



**ఖానాపూర్, సెప్టెంబర్ 24:**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్‌లో, పట్టణంలోని శ్రీరాంనగర్ భీమన్నా గల్లీలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం దుర్గమాత మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నపూర్ణ దేవి అమ్మవారిగా మూడో రోజు దర్శనం ఇచ్చారు. అర్చకులు ఆధ్వర్యంలో అభిషేకం, పారాయణం, మంత్రపుష్పం, అర్చనలు నిర్వహించారు. భవాని దీక్ష పరులు భజనలు చేస్తూ పాటలు పాడారు. ప్రతి రోజూ వివిధ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పంబాల భీమేశ్వర్, వినోద్, మైలారపు శ్రీనివాస్, గడ్డి రమేశ్, ప్రమోద్ కుమార్, నాగరాజు, భీంరావ్, శ్యాం పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడిన మహిళా పోలీసులు



**ఖానాపూర్, సెప్టెంబర్ 24 :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఏఆర్ఎస్ కాలేజీలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నారీశక్తి ఖానాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ ఆడారు. డబ్ల్యూఎస్ఐ జ్యోతిమణి, నారీశక్తి డబ్ల్యూపీసీ మల్లేశ్వరి, నర్మదా కాలేజీ విద్యార్థినులతో కలిసి ఉల్లాసంగా బతుకమ్మ ఆడారు. ఆట ఆడుతూ, పాటలు పాడుతూ అలరించారు. బతుకమ్మ క్రమశిక్షణకు నిదర్శనం అని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

## వైద్య కళాశాల పనులు వేగవంతం : జిల్లా కలెక్టర్

**శెనార్తి మీడియా, మంచిర్యాల** : మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం గుడిపేటలో నిర్మాణ పనులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో వైద్య సదుపాయాలు విస్తరించేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో కళాశాల నిర్మాణం జరుగుతోందని, అధికారులు సమన్వయంతో కృషి చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. జాతీయ రహదారి 63 నిర్మాణానికి సంబంధించి భూసేకరణ అవార్డుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

## అలరించిన 'తేజస్ స్పార్క్'



**శెనార్తి మీడియా, కొత్తపల్లి :**

కొత్తపల్లి పట్టణంలోని తేజస్ డిఫెన్స్ అకాడమీ, జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా ఏర్పాటుచేసిన 'తేజస్ స్పార్క్' అందరినీ అలరించింది. నిత్యం చదువు, స్టడీ అవర్స్, ఎగ్జామ్స్ తో బిజీ బిజీగా ఉండే విద్యార్థులకు ఎంటర్‌టైన్‌మెంట్ ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు కాలేజ్ చైర్మన్ సీహెచ్.సతీష్ రావు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు, కాలేజీకి మంచిపేరు తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో భాగంగా జబర్దస్త్ యాక్టర్స్, మై విలేజ్ షో యాక్టర్స్, కమెడియన్ సదన్న తమ స్కిట్లతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, లెక్చరర్స్ పాల్గొన్నారు.



## వైద్యం చేయించుకొనే స్థోమత లేక ఆత్మహత్య



**ఖానాపూర్, సెప్టెంబర్ 24 :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామానికి చెందిన గడ్డం ఎల్లయ్య (45) అనే వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఇంట్లో కనబడక పోవటంతో కుటుంబ సభ్యులు పలు చోట్ల, చుట్టుపక్కల ప్రాంతాలలో వెతకారు. గోసంపల్లి శివారులో గల కొండేరి రాజేశ్వర్ మామిడి తోటలో మామిడి చెట్టు కొమ్మకు చున్నీతో ఉరేసుకొని కనబటంతో కుటుంబం సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. అయితే మృతుడికి రెండు నెలల క్రితం పాము కరిచింది. దీనితో వైద్య చేయించుకొనేందుకు ఖర్చుల నిమిత్తం అప్పులు పలు చోట్ల అప్పు చేసాడు. ఆ అప్పులు తీర్చలేక ఆర్థిక స్థోమత లేక, అప్పుల బాధ ఎక్కువ కావటం అలాగే వైద్యానికి ఖర్చులు ఎక్కువ అవుతున్నాయని తీవ్ర మనస్తాపం చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాహుల్ తెలిపారు.

## బతుకమ్మ వీడియోలకు ప్రోత్సాహకాలు

**నిర్మల్, సెప్టెంబర్ 24**

జిల్లాలో జరుగుతున్న బతుకమ్మ సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు, బతుకమ్మ గ్రూపులు తీసిన వీడియోలను కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌కి పంపితే, అందులో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రోత్సాహకాలు అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు. రెండు నిమిషాల లోపు నిడివి గల హై క్వాలిటీ వీడియోలను ఈ నెల 30లోగా పంపాలని సూచించారు. ఎంపికైన వీడియోలను జిల్లా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్టు చేస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు తమ వీడియోలను వాట్సాప్ నంబర్ 91005 77132 కి పంపాలని కోరారు. వీడియో పంపేటప్పుడు వ్యక్తి పేరు లేదా బతుకమ్మ గ్రూప్, సంఘం పేరు, చిరునామా, మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## సామాజిక సేవలో.. కేమ శ్రీకాంత్..

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్ :**

సామాజిక వేత్త,స్మైల్ సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్..తన సొసైటీ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు.బుధవారం కేమ శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా రిమ్స్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దాదాపు 30 మంది యువకులు రక్తదానం చేయగా వారిని రిమ్స్ డైరెక్టర్ అభినందించారు.అనంతరం రిమ్స్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బంతిపెల్లి దయాకర్,రాకేష్, మనోజ్, సురేష్, రఫీ,రవికాంత్ యాదవ్, సాయి గౌడ్, కిరణ్,విశాల్, రామకృష్ణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## మస్కాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల విజిట్

ఖానాపూర్, సెప్టెంబర్ 24 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను సీపీవో జీవరత్నం బుధవారం విజిట్ చేసి పరిశీలించారు. గ్రామంలో నిర్మాణం చేసే ప్రతి ఇంటిని స్వయంగా వెళ్లి చూసారు. ఇండ్ల నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తొందరగా పూర్తి చేయాలని చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావ్, సిబ్బంది ఉన్నారు.